ప్రకాశం జిల్లా తేది: *04.03.2024*

ప్రజా ఫిర్యాదుల సత్వర పరిష్కారమే పరమావధిగా స్పందన కార్యక్రమం నిర్వహించిన ప్రకాశం జిల్లా పోలీసులు

ప్రకాశం జిల్లా పోలీస్ స్పందనకు *71* పిర్యాదులు

ప్రజా ఫిర్యాదుల పరిష్కారం కొరకు సోమవారం 'స్పందన' కార్యక్రమంను జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ పి.పరమేశ్వర రెడ్డి ఐ.పి.యస్ గారి ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ (క్రైమ్) శ్రీధర్ రావు గారు మరియు పోలీసు అధికారులు నిర్వహించారు. జిల్లాలో పలు ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల అర్జీలను పోలీస్ అధికారులు స్వీకరించి, వారితో ముఖాముఖీగా మాట్లాడి వారి సమస్యల పూర్వాపరాలను అడిగి తెలుసుకొని, వాటిని చట్టపరిధిలో పరిష్కరిస్తామని ఫిర్యాదిదారులకు భరోసా కల్పించారు. అందిన ఆయా ఫిర్యాదులపై సంబందిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్టప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువులోగా ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు.

ఈ రోజు స్పందన కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...

ఫ్లిప్కార్ట్ లక్కీ డ్రా లో మీ పేరు వచ్చిందని, *Rs.15,00,000* గెలుచుకున్నారని నమ్మించి, అవి రావాలంటే ముందుగా *1%* అనగా *Rs.15000* కంపెనీకి ట్రాన్స్ఫర్ చేయాలని బదిలీ చేయించుకుని తర్వాత లక్కీ డ్రా డబ్బులు బ్యాంకు ట్రాన్స్ఫర్ అయ్యాయని ఐటి రిటర్న్స్ క్రింద *Rs.32,000* కట్టించుకొని, మళ్లీ జీఎస్టీ కింద *Rs.60,000* కట్టాలని లేకుంటే ముందు చెల్లించిన డబ్బులు రావని బెదిరిస్తూ తనని సైబర్ కేటుగాళ్లు మోసం చేశారని కనిగిరి మండలంకు చెందిన ఓ బాధితుడు ఫిర్యాదు.

డిగ్రీ చదివి ఉద్యోగ ప్రయత్నం చేస్తున్న తనకు పల్నాడు జిల్లా ఈపురు మండలంకు చెందిన చింత సతీష్ అనే వ్యక్తి పరిచయమై సాఫ్ట్వేర్ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికి దశల వారీగా *Rs.4,50,000* ట్రాన్స్ఫర్ చేయించుకుని ఉద్యోగం ఇప్పించకపోగా కట్టిన డబ్బులు తిరిగి ఇవ్వకుండా మోసం చేశాడని దొనకొండ మండలం చెందిన ఒక యువకుడు ఫిర్యాదు.

ఈ స్పందన కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ యం.కిషోర్ బాబు, దిశ డిఎస్పీ *CH*.శ్రీనివాసరావు, ట్రాఫిక్ డిఎస్పీ *V*. శ్రీనివాసరావు, ప్యానెల్ అడ్వొకేట్ బివి.శివరామకృష్ణ, స్పందన ఎస్సైలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

 

